ప్రజాశక్తి

శుక్రవారం 29 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వైద్య శాఖలో 'కలెక్షన్ కింగ్' !

- ఉద్యోగ విరమణ ఫంక్షన్ పేరుతో వసూళ్ల దందా
- కీలక సీట్లన్నీ ఈ అధికారి చేతిలోనే
- ఫైలుకో రేటు పెట్టి వసూళ్లు?

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖలో 'కలెక్షన్ కింగ్' అవతారమెత్తిన ఓ వైద్యాధికారి వసూళ్లకు అదుపు లేకుండా పోతుంది. దీంతో జిల్లాలోని వైద్యులు, ఉద్యోగులు హడలిపోతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సిన ఓ వైద్యాధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో తిష్ట వేసి వచ్చిన ప్రతి అవకాశాన్ని తనకు అనుకూలంగా మలచుకుని ఫైలుకో రేటు పెట్టి వసూళ్లు చేస్తూ కలెక్షన్ కింగ్‌గా మారినట్లు ఆ శాఖ ఉద్యోగులే పేర్కొంటున్నారు.



Good Afternoon Dear Medical Officers,

As you all know, our respected DMHO Madam will be retiring on 31-08-2025. This marks a significant moment, as it is the first-ever retirement of a DMHO in Krishna District.

To honor her dedicated service and contribution to public health, we, as the doctors' fraternity, would like to give her a grand and memorable send-off. This is not just a farewell—it's a gesture of our gratitude, respect, and unity as a medical community.

We humbly request the support and contribution of all Medical Officers in the district to make this event a great success. The estimated contribution is ₹2000 per head.

Kindly join hands with us by giving your valuable suggestions and active participantion in making this a heartfelt and unforgettable farewell for our beloved DMHO Madam.

Thank you all in advance for your kind cooperation and enthusiastic participation.

10:21 AM

అధికారి పంపిన మెసేజ్

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఓ వైద్యాధికారి కొంత మంది ప్రజాప్రతినిధుల అండదండలతో, ఉన్నతాధికారుల ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై ఇక్కడే కొనసాగుతున్నాడు. ఇక ఏ అధికారి కృష్ణాజిల్లాకు వచ్చినా వారికి కావాల్సిన సపర్యలు అన్ని చక్కబెడుతూ ఉంటాడని భోగట్టా. దీంతో వచ్చిన జిల్లా అధికారులు కూడా ఈ అధికారి చెప్పింది చేసే పరిస్థితికి వచ్చారు. ఇదే అదునుగా భావించిన ఈ వైద్యాధికారి ఇక కార్యాలయంలో కలెక్షన్ కింగ్ అవుతారం ఎత్తారు. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫంక్షన్ పేరుతో అక్రమ వసూళ్లకు తెర లేపారు. ఫంక్షన్‌కు ఒక్కో వైద్యుడు రూ.2 వేలు చొప్పున, దీంతో పాటు ఒక్కో ప్రాథమిక ఆరోగ్య (మిగతా 2లో)

డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ఉమ్మడి కృష్ణాలో 1,048 మందికి కాల్ లెటర్లు

సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మెగా డీఎస్సీ-2025లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన గురువారం స్థానిక నోబుల్ కళాశాలలో ప్రారంభమైంది. దీని కోసం మొత్తం 21 రూములను ఏర్పాటు చేశారు. ఏఎస్‌పిడి అబ్జర్వర్ ప్రసన్న కుమార్, డిఈఓలు పీవీజె రామారావు, యువి సుబ్బారావు పర్యవేక్షణలో పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. మూడు రూములకు ఒక డివైఈఓ ఇంచార్జ్‌గా వ్యవహరించారు. ప్రతి రూములో ఒక ఎంఈఓ, హెచ్‌ఎం, డిప్యూటీ తహశీల్దార్, టెక్నికల్ అసిస్టెంట్, ఒక పీడీలను నియమించారు. మొత్తం 1,048 మంది అర్హత పొందిన అభ్యర్థులను మెరిట్ కమ్ రోస్టర్ పద్ధతిలో పరిశీలనకు విద్యాశాఖ కాల్ లెటర్లు జారీ చేసింది. కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థులను ఒక్కో రూములో 50 మంది చొప్పున సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యేలా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, డిసేబుల్డ్ వెల్ఫేర్ శాఖల అధికారులు, గురుకుల విద్యాలయాల ప్రతినిధులు బృందాలుగా పాల్గొని పరిశీలనకు హాజరయ్యారు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 1208 పోస్టులు భర్తీకి విద్యాశాఖ నోటిఫై చేసింది. మొత్తం 19,953 మంది అభ్యర్థులు (మిగతా 2లో)

బషీర్‌బాగ్ ఉద్యమ వీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కార్యదర్శులు వై.నరసింహారావు, డివి కృష్ణ

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు

- వామపక్ష నేతల పిలుపు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో బషీర్‌బాగ్ ఉద్యమ వీరులకు నివాళి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలు, ప్రతిజ్ఞ దినం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ భారాలను రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లను ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడ లెనిన్‌సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, వామపక్ష నేతలు పాల్గొన్నారు. ... వార్తలు మెయిన్, టబ్లాయిడ్ పేజీల్లో

పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు

ప్రజాశక్తి-యంత్రాంగం: వర్షాలకు వాగులు, వంకలు పొర్లుతుండటంతో ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు గ్రామాలకు గురువారం రాకపోకలు నిలిచిపోయాయి. జి.కొండూరు మండలంలోని కందులపాడు అడ్డరోడ్డు వద్ద ఉన్న బుడమేరు వాగు పొంగి తాత్కాలిక వంతెనపై వాగు వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో వెలగలేరు, కందులపాడు విజయవాడ మీదుగా వచ్చే వాహనాలు జి.కొండూరు వైపు రావడం పూర్తిగా నిలిపివేశారు. దీంతో బుడమేరు రెగ్యులేటర్ పరిస్థితిని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పరిశీలించారు.

జి.కొండూరు మండలం కందులపాడు వద్ద బుడమేరును పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

వీరులపాడు మండలంలో వైరా కట్టలేరుకు వరద రావడంతో దాములూరు, పల్లంపల్లి గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. జుజ్జూరు -చట్టంవరం, ఏనుగడ్డ వాగుకు పెద్ద ఎత్తున వరద రావడంతో పెద్దాపురం గుడి, మాధవరం, జుజ్జూరు, రంగాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయా. ఏనుగు గడ్డ వాగుకు వరద నీరు వస్తుండటంతో చిలుకూరు వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు, జూపూడి చిన్నలంక గ్రామాల్లో వరదని సబ్‌కలెక్టర్ చైతన్య పరిశీలించారు. రెడ్డిగూడెం మండలంలో రంగాపురం గ్రామ పంచాయతీ శివారు తాడిగూడెం - ఓబులాపురం గ్రామాల మధ్య వరద కారణంగా ట్రాక్టర్‌లను అడ్డుపెట్టి రాకపోకలను నిలిపివేశారు. ఓబులాపురం - నరుకుళ్లపాడు మధ్య ఉన్న వాగు నీటి ప్రవాహంతో ప్రమాదకరంగా మారడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

... వార్తలు 6వ పేజీలో

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి పులిచింతల ప్రాజెక్టుకు వచ్చిన వరద నీటిని వచ్చినట్లుగా దిగువుకు విడుదల చేయడంతో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు బ్యారేజీకి వరద ప్రవాహం పెరిగింది. గురువారం ఉదయం నుంచి గంట గంటకు వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతూ 4,37,298 క్యూసెక్కులకు చేరింది. దీంతో బ్యారేజీ గేట్లను పూర్తిస్థాయిలో పైకి ఎత్తి వచ్చిన వరద నీటిలో కృష్ణా తూర్పు, పశ్చిమ కాల్వలకు 8,540 క్యూసెక్కులను సాగు పనుల నిమిత్తం విడుదల చేశారు. మిగిలిన 4,27,455 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజీకి వరద ఉధతి పెరగటంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నీటి నిల్వ సామర్థ్యం 12.7 అడుగుల మేరకు కొనసాగుతుంది. కృష్ణానదికి వరద ప్రవాహం పెరిగిన క్రమంలో నదీ కరకట్ట ప్రాంతాలతో పాటు లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

విజయవాడలో డ్రగ్స్ కలకలం

- 19 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం
- పోలీసుల అదుపులో ఇద్దరు విద్యార్థులు

వార్త మెయిన్‌లో

మొదటిపేజీ తరువాయి

వైద్య శాఖలో 'కలెక్షన్ కింగ్' !

కేంద్రం వారు ఐదు వేలు పంపించాలని టార్గెట్ పెట్టి మరీ సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు ఫోన్ ద్వారా సమాచారం పంపాడు. దీంతో ఈయన అక్రమ వసూళ్ల దందా బయటకు పొక్కింది. సమాచారం అందుకున్న వైద్య అధికారులు, ఉద్యోగులు సదరు అధికారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫైలు కో రేటు?

ఈ శాఖ లో ఉన్నతాధికారి వద్ద ఏ పని కావాలన్నా ముందు ఈ వైద్యాధికారిని సంప్రదించాల్సి ఉంటుంది. దీంతో ఆయన పనిని బట్టి వచ్చిన వ్యక్తి ఎంత సమర్పించుకోవాలో సెలవిస్తారు. దాన్నిబట్టి ఆయన ఆ ఫైల్ను ఉన్నతాధికారి వద్దకు చేరుస్తాడనేది ఉద్యోగులు చెబుతున్న మాట. అందులో భాగంగానే వైద్యుల సర్వీస్ రెగ్యులైజేషన్‌కు పది వేలు, మెడికల్ లీవులు మంజూరుకు ఐదు వేలు, సరెండర్ లీవులు మంజూరుకు రెండు వేలు చొప్పున నిర్ణయించి వసూలు చేస్తారనేది ఉద్యోగ వర్గాల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ అధికారి బదిలీ అయ్యారు కానీ రిలీవ్ చేయకుండా జాప్యం చేయడంతో ఆ అధికారి సంబంధిత వైద్య అధికారిని సంప్రదించడంతో రూ.50 వేలకు ఒప్పందం కుదుర్చుకుని, రిలీవ్ ఆర్డర్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

కమాండ్ (కలెక్షన్) కంట్రోల్ రూమ్

కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మరీ ఇటువంటి కలెక్షన్ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడా లేని కమాండ్ కంట్రోల్ రూమ్ ఇక్కడ ఎందుకు ఏర్పాటు చేసినట్లో ఎవరికీ అర్థం కాదు. కమాండ్ కంట్రోల్ రూమ్‌ను కలెక్షన్ కంట్రోల్ రూమ్‌గా మార్చారనే విమర్శలు లేకపోలేదు. ఇక్కడ పని చేయడానికి పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే పలువురు వైద్య సిబ్బందిని తీసుకొచ్చినట్టు సమాచారం. దీనివల్ల ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీరి ద్వారా అందాల్సిన వైద్య సేవలు అందకుండా పోతున్నాయని దీంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి స్టోర్ రూము ఆ శాఖ కార్యాలయంలోనే ఉండాలి. కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా స్టోర్ రూము ఈ అధికారి ఇంటికి చేరినట్లు సమాచారం. 2021 నుండి ఈ స్టోర్ రూము అవసరాలకు ఈ అధికారి ఇంటి ఆవరణలో అద్దెకు తీసుకున్నట్లు ఇందు నిమిత్తం స్టోర్ రూముకు అద్దె చెల్లింపులు పేరుతో ఇటీవలే రూ.18 లక్షలు నిధులు కూడా విడుదల చేసినట్లు తెలుస్తోంది. అసలు కార్యాలయంలో ఉండాల్సిన స్టోర్ రూమ్ బయటపెట్టడం ఏంటి, ఇందుకు అనుమతులు ఎవరిచ్చారు అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ శాఖలో ఏ స్థానం ఖాళీ అయినా ఈ అధికారికే ఇన్చార్జి పగ్గాలు అప్పజెబుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఎన్ ఆర్‌హెచ్ఎం విభాగంలో డిపిఓ, 104 విభాగాలు సీట్ల బాధ్యతలు నిర్వహిస్తుండగా త్వరలో ఎన్‌టిఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ ఇంచార్జి బాధ్యతలు కూడా అప్పజెప్పడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఈ శాఖలో జరుగుతున్న వసూళ్ల దందా, కలెక్షన్ కింగ్‌పై విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోగ్య శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

దరఖాస్తు చేసుకోగా వీరిలో 6,543 మంది పురుషులు, 13,410 మంది మహిళలు ఉన్నారు. డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రాలకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. అయితే మెరిట్ లిస్టులో ఉన్నప్పటికీ కాల్ లెటర్లు రాకపోవడంతో వారు సందేహాలు వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెరిట్, రోస్టర్, ఖాళీల ఆధారంగా మాత్రమే కాల్ లెటర్లు పంపించామని స్పష్టం చేశారు. రెండు, మూడు పోస్టులు సాధించిన అభ్యర్థులకు, ఒక్క పోస్టు మాత్రమే, అదీ అభ్యర్థి దరఖాస్తులో చూపిన ప్రాధాన్యత క్రమం ప్రకారమే అవకాశం ఉండటంతో చాలా మందికి కాల్ లెటర్లు అందక నిరాశ చెంది వెనుదిరిగారు. సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులకు వచ్చిన సందేహాలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరవు, కృష్ణాజిల్లా అధ్యక్షులు షౌకత్ హుస్సేన్, జె.లెనిన్‌బాబు, ఎన్‌టిఆర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, నాయకులుషేక్ హుస్సేన్, ఎన్.వెంకటేశ్వర్లు, ఎండి జిలానీ పాల్గొన్నారు.

ప్రజల్లో సైన్స్ విజ్ఞాన్ని పెంచాలి

ప్రజాశక్తి-విజయవాడ: జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఊరూర జన విజ్ఞానం తెలుగు కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ కౌతావారి కళావేదికలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఊరూర జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ, ఆల్ ఇండియా పీపుల్ సైన్స్ నెట్వర్క్ కార్యవర్గ సభ్యులు జి మురళీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాన్య ప్రజలకు సైన్సు విజ్ఞానాన్ని శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించాలని అన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి సామాన్య ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడానికి గత 40 ఏళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో జనవిజ్ఞాన వేదిక కషి అద్వితీయం అని అన్నారు. వచ్చే నెల 13, 14 తేదీలలో విజయనగరంలో జన విజ్ఞాన వేదిక ఎపి రాష్ట్ర 18వ మహాసభలు ఘనంగా జరగనున్నాయని, ప్రజలు ఈ మహాసభలను, వివిధ జిల్లాల్లో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమాజ పురోగమనానికి సైన్సు అభివద్ధికి అవినాభావ సంబంధం ఉందన్నారు. వేల సంవత్సరాల మానవజాతి చరిత్రలో వందలాది సైన్సు ఆవిష్కరణలు మానవజాతి పురోగతికి దోహదం చేశాయన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు కళావాహని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు.

రైతు సంఘం నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా మైలవరం రైతు సంఘం నాయకులు, పలువురు రైతులపై పెట్టిన కేసును మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి గురువారం కొట్టివేశారు. 2022లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మద్దతు ధర ప్రకటించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పుల్లూరు జాతీయ రహదారి వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు లంక వెంకటేశ్వరరావు, చిలుకూరు సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీనివాస్ రెడ్డి, మరికొందరు రైతులు కలిపి మొత్తం 12 మందిపై కేసు నమోదు చేశారు. సిపిఎంకు చెందిన న్యాయవాది రావురి రమేష్ బాబు రైతు సంఘం నాయకుల పక్షాన వాదనలు వినిపించారు. మైలవరం జూనియర్ సివిల్ జడ్జి ఎం శైలజ గురువారం కేసును కొట్టివేశారు. దీంతో రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: దేశంలోని నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారికి చూపుని ప్రసాదించి వారికి నూతన జీవితాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా.వెలగా జోషి పేర్కొన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలోని నేత్రదాన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా నాస్తికకేంద్రం ఎసి కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటైన నేత్రదాన అవగాహన ప్రదర్శనశాలను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం వెలగా జోషి తన కళ్లను దానం చేస్తున్నట్లుగా నేత్రదాన ప్రతిజ్ఞా పత్రాన్ని నింపి ఇచ్చారు. ప్రదర్శనశాల సెప్టెంబరు 8 వరకు విద్యార్థులు, ప్రజల సందర్శనార్థం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.సమరం కోరారు. రేపటి నుండి అంటే విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, స్లోగన్, పాటల పోటీలు, క్విజ్ నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వివరాలకు 9704020303ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రశ్మి, ఐ బ్యాంక్ మేనేజర్ డి.రవి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -మైలవరం

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మైలవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం శైలజ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. పిల్లలపై లైంగిక వేధింపులు, పోక్సో యాక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రావూరి రమేష్ బాబు, జి శ్రీనివాసరావు, ఎస్సై సుధాకర్, ఏపీపీ కష్ణ కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ హైమావతి, న్యాయవాదులు బుద్ధారపు వెంకట్రావు, వీటి కిషోర్,తదితరులు పాల్గొన్నారు

ఎల్ఐసి బాండ్ పోయింది

రూపీంద్రరావు చవట తండ్రి నరసింహారావు బ్రాహ్మణ బజార్, జగ్గయ్యపేట ప్రస్తుత నివాసం మారతాళి, బెంగళూరు జగ్గయ్యపేట ఎల్.ఐ.సి. కార్యాల్యంలో 28-12-2015 వ తెదిన ఎల్.ఐ.సి. పాలసీ నెంబర్ 677328915 తీసుకున్నాను. ఈ పాలసీ బాండ్‌ను బెంగళూరులో ఇల్లు మారుతుండగా పోయింది. ఎవరికయినా ఎల్ ఐ సి బాండ్ దొరికినచో ఈ క్రింది నంబర్ కు ఫోన్ చేయగలరు.

సెల్ నెంబర్ 09008515673.

పాస్‌పోర్టు పోయినది

నా పేరు బర్ల జయలక్ష్మి W/o బర్ల వెంకటేశ్వర్లు డోర్ నెం. 20-4-176, పసుపులేటి వారి వీధి, 5వ లైన్, అయోధ్య నగర్ కాపురస్తులు విజయవాడ. నా పాస్‌పోర్టు నెం. **V4288620**, ఫొటోస్టాట్ తీయించుకొనుటకు నా ఇంటి నుండి వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. పై పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయ గలరు.

ఇట్లు
జయలక్ష్మి బర్ల,
అయోధ్యనగర్, విజయవాడ, ఎన్‌టిఆర్‌జిల్లా.
ఫోన్ : 9666555350, 9504040483

IN THE COURT OF THE AGENT TO GOVT. (DISTRICT COLLECTOR) AT BHADRADRI KOTHAGUDEM DISTRICT H.M.O.P.No. 8 OF 2025

BETWEEN:
Thuthari Ram Prasad .....Petitioner
AND
Thuthari@ Upperla Sri Latha ...Respondent

NOTICE

To
Thuthari @ Upperla Sri Latha, W/o. Thuthari Ram Prasad, age 27 years, Occ: House wife, R/o.H.No.1-1, Narayanapuram Village of Thallada Mandal, Khammam District and also residing C/o.Upperla Venkateswarlu, H.No.2-232, Pedda Gopathi, Konijerla Mandal, Khammam District and Working address at Neeraja Multi Specialty Hospital, Vijayawada, NTR District and C/o.Kolipaka Balakrishna, H.No.2-30, Nemali, Gampalagudem Mandal, NTR District. Mobile No: 7993539899.

That the petitioner filed the above HMOP against you for Dissolution of Marriage. The above case is posted for your appearance on 26-09-2025.

Hence, you are hereby informed to appear before the above said court on **26-09-2025 at 3:30 P.M** either in person or through your counsel, else matter will be decided on merits.

By order of the court.

Kothagudem
Date:25-08-2025

N. RAMA KRISHNA RAO
Advocate for Petitioner
Kothagudem

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O. S. No. 20/2025

Between:
నూకల శ్రీరామ్ వగైరా ... వాదులు
మరియు
చిన్నం ఐశ్వర్యలక్ష్మీ వగైరా ....ప్రతివాదులు

To.,
3వ ప్రతివాది : చిన్నం విజయలక్ష్మి, D/o.(లేటు) చిన్నం సముద్రుడు, జింజేరు, పెడన మండలం. కృష్ణాజిల్లా

పై నెంబరు O.S. No. 20/2025లో 3వ ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 04.09.2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని.లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరైమీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :04.09.2025

పేరక సదాశివరావు
వాదుల తరపున న్యాయవాది
మచిలీపట్నం
సెల్ నెం.92905 33394

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 233/2025 in O. S. No. 20/2025

Between:
నూకల శ్రీరామ్ వగైరా ... పిటీషనర్స్/ వాదులు
మరియు
చిన్నం ఐశ్వర్యలక్ష్మీ వగైరా .... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To.
3వ రెస్పాండెంట్ /3వ ప్రతివాది :
చిన్నం విజయలక్ష్మి, D/o. (లేటు) చిన్నం సముద్రుడు, జింజేరు, పెడన మండలం. కృష్ణాజిల్లా

పై నెంబరు I. A. 233/2025 in O.S. 202025 లో 3వ రెస్పాండెంట్/ 3వ ప్రతివాది అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది 04.09.2025నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30 ని.లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరైమీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :04.09.2025

పేరక సదాశివరావు
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
మచిలీపట్నం
సెల్ నెం.92905 33394

In the Court of the Hon'ble III Additional Senior Civil Judge at Vijayawada I.A. 18 of 2024 in O.S.No. 24 of 2018

Between:
Aluri Siva Prasad@Sivaiah
... Petitioner / Plaintiff
and
Aluri Anjaneyulu & 9 others
... Respondents / Defendants
Summons to 8 to 10 Defedants
8) Vukanti Venkata Reddy Kumar S/o. Janardhana Rao
9) Vukanti Raghavendra Kumar S/o. Janardhana Rao
10) Vukanti Aruna W/o. Janardhana Rao

The 8 to 10 respondents are residing in same address R/o. Ananthayyapet K.N. Palem Post, Gudur Mandal, Machilipatnam, Krishna District.

పై నెంబరు దావా నందు 8 to 10 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమాన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారు ఎదుట ది. 04-09-2025 ఉ॥ 10-30 ని॥లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల పై దావాను మీ పరోక్షమును తీర్మానింపబడును.

శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
ఎస్.డి. శ్రీనివాసరావు, అడ్వకేట్
విజయవాడ. సెల్: 9848018456
వాయిదా తేది: 04-09-2025

In the Court of the Hon'ble III Additional Senior Civil Judge at Vijayawada I.A. 19 of 2024 in O.S.No. 24 of 2018

Between:
Aluri Siva Prasad@Sivaiah
... Petitioner / Plaintiff
and
Aluri Anjaneyulu & 9 others
... Respondents / Defendants
Summons to 8 to 10 Defedants
8) Vukanti Venkata Reddy Kumar S/o. Janardhana Rao
9) Vukanti Raghavendra Kumar S/o. Janardhana Rao
10) Vukanti Aruna W/o. Janardhana Rao

The 8 to 10 respondents are residing in same address R/o. Ananthayyapet K.N. Palem Post, Gudur Mandal, Machilipatnam, Krishna District.

పై నెంబరు దావా నందు 8 to 10 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమాన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారు ఎదుట ది. 04-09-2025 ఉ॥ 10-30 ని॥లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల పై దావాను మీ పరోక్షమును తీర్మానింపబడును.

శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
ఎస్.డి. శ్రీనివాసరావు, అడ్వకేట్
విజయవాడ. సెల్: 9848018456
వాయిదా తేది: 04-09-2025

In the Court of the Hon'ble III Additional Senior Civil Judge at Vijayawada I.A. 20 of 2024 in O.S.No. 24 of 2018

Between:
Aluri Siva Prasad@Sivaiah
... Petitioner / Plaintiff
and
Aluri Anjaneyulu & 9 others
... Respondents / Defendants
Summons to 8 to 10 Defedants
8) Vukanti Venkata Reddy Kumar S/o. Janardhana Rao
9) Vukanti Raghavendra Kumar S/o. Janardhana Rao
10) Vukanti Aruna W/o. Janardhana Rao

The 8 to 10 respondents are residing in same address R/o. Ananthayyapet K.N. Palem Post, Gudur Mandal, Machilipatnam, Krishna District.

పై నెంబరు దావా నందు 8 to 10 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమాన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారు ఎదుట ది. 04-09-2025 ఉ॥ 10-30 ని॥లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల పై దావాను మీ పరోక్షమును తీర్మానింపబడును.

శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
ఎస్.డి. శ్రీనివాసరావు, అడ్వకేట్
విజయవాడ. సెల్: 9848018456
వాయిదా తేది: 04-09-2025

మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

వినాయక పందిళ్ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు, పందిళ్లు నిమజ్జన కార్యక్రమాల భద్రతా ఏర్పాట్లపై గురువారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని కప్పలదొడ్డి, చిన్న ఆకులమన్నాడు,తోట మూల సెంటర్ లో ఉన్న రెండు విగ్రహాలు, తులసీ థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మండపాల వద్ద భద్రత చర్యలు, భక్తుల రాకపోకలు, ప్రజా శాంతిభద్రత, నిమజ్జన సమయంలో పాటించవలసిన నిబంధనల గురించి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అనేక సూచనలు చేశారు. వినాయక విగ్రహ మండపాలు పందిళ్ళ వద్ద అగ్ని మాపక పరికరాలు, సురక్షితమైన విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చాలన్నారు. దీపాలు వెలిగించే సమయంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా సమస్య వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.

వీరాంజనేయ దేవస్థానం హుండీ ఆదాయం రూ.69 వేలు

ప్రజాశక్తి-పామర్రు : ఉండపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు 91 రోజులకు 69 వేల 702 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి. ప్రసాద్ రావు గురువారం తెలిపారు. ఇంద్రకీలాద్రి కొత్తపేట విజయవాడ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కార్యదర్శి ఎన్ వి సుబ్బారావు పర్యవేక్షణలో గ్రామస్తులు, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మట్ట వెంకటేశ్వరరావు,వెన్నా శ్రీనివాసరావు, కూనపురెడ్డి సుబ్బారావు, ఈడే గంటేశ్వరావు ఈ లెక్కింపులో పాల్గొన్నారు.

వరదలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనేం దుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లాలోని వరద పరిస్థితులపై మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం కష్ణా నదిలో వరద ఉధతి అధికంగా ఉందన్నారు. గురువారం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుండి కష్ణా నదిలోకి 3.97 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారన్నారు. ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరుకుందన్నారు. జిల్లా యంత్రాంగం అంతా వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, సంబంధిత మండలాల అధికారులందరినీ అప్రమత్తం చేశామన్నారు. తొట్లవల్లేరు మండలంలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఒక ఎస్ డి ఆర్ ఎఫ్ బందాన్ని పంపించాలని కోరామన్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్లో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ఎవరైనా సరే సహాయక చర్యలకు కోసం 08672 252572 అనే నంబర్కు ఫోన్ చేయవ చ్చన్నారు. బుడమేరు పరిధిలో కూడా కొంత వర్షపాతం నమోదు కావడంతో గత ఏడాది వచ్చిన బుడమేరు వరదల తాకిడికి గురైన ప్రాంతాలను దష్టిలో ఉంచుకొని ఆ ప్రాంత గ్రామస్తులను అప్రమత్తం చేశామన్నారు. వరదల వలన ఇప్పటి వరకు పంట నష్టం ఏమీ లేదన్నారు. అనంతరం యూరియా సరఫరా పై మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్ ు-ప్యాక్స్) ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. రబి సీజనుకు యూరియా ప్రభుత్వం సరఫరా చేస్తుందో లేదో అనే అపోహతో కొంతమంది రైతులు ముందుగానే అధికంగా యూరియాను కొనుగోలు చేస్తున్నారన్నారు. మరి కొంతమంది వ్యవసాయేతర పనులకు యూరి యాను దారి మళ్ళిస్తున్నారన్నారు. ఆ విధంగా పక్కదారి పట్టించే వారిపై చట్టరీత్యా కఠినమైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఆక్వా రైతులకు బీమా పథకాన్ని వర్తింప చేయాలని, విద్యుత్‌తో రాయితీలు ఇవ్వాలనికౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. ఆక్వా రైతుల సమస్యలపై కృత్తివెన్నులో గురువారం సదస్సు నిర్వహిం చారు. ఈసదస్సులో పాల్గొన్న ఎం. హరిబాబు మాట్లాడుతూ ఆక్వా రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే తీర్మానం చేయించా లని, యూరియా, పొటాష్‌లను రైతాంగానికి సరిపడా వెంటనే అందించా లని కోరారు. రైతుసంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈకార్య క్రమంలో రాష్ట్ర మత్స్య కార్మిక సంఘరాష్ఠ కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, పల్నాటి శ్రీనివాసరావు, , ప్రత్తి రామాంజనేయులు, సర్పంచి పుప్పాల నరసింహారావు, బసవనీరజం, కనుమిల్లి దామోదర్‌రావు పాల్గొన్నారు.

పంటల బీమాతో రైతులకు భరోసా

ప్రజాశక్తి-కోడూరు : రైతులు పంట బీమా చెల్లించడం వల్ల(క్రాఫ్ట్ ఇన్సూరెన్స్) విపత్కర పరిస్థితుల్లో రైతులకు భరోసా కల్పిస్తుందని బడే వారి పాలెం పిఎసిఎస్ అధ్యక్షులు మర్రె గంగయ్య అన్నారు. గురువారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయం వద్ద సెక్రటరీ బడే సురేష్ అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫసల్ బీమా క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చెల్లింపు విషయంలో సంఘ సిబ్బందికి సహకరించి భీమా నమోదుకు కావలసిన పాస్ బుక్ జిరాక్స్, అడంగల్ జిరాక్స్ అందించి ఎకరానికి 800 నుంచి 900 రూపాయల వరకు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. పంట బీమా చెల్లించుట వల్ల రైతులకు కలుగు ఉపయోగాలను వివరించారు. రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో టిడ్కో గృహాలు, చుట్టుపక్కల విద్యుత్ వినియోగదా రులకు ఎంతగానో ఉపయోగప డుతుందని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మంత్రి ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని రుద్రవరం ఏపీ టిడ్కో గహ సముదాయం వద్ద 7.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన విద్యుత్ సబ్స్టేషన్ను, చిన్నాపురం సబ్స్టేషన్ నుండి కోన సబ్ స్టేషన్ వరకు కోడూరు సబ్స్టేషన్ కొరకు 3.75 కోట్లు రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్స్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్స్టేషన్ ద్వారా టిడ్కో రుద్రవరం, రుద్రవరం, శారద నగర్, గుండు పాలెం, ఆర్. గొల్లపాలెం, కష్ణారావుపేట ప్రదేశాలకు విద్యుత్ సరఫరా చేస్తారన్నారు. విద్యుత్తు సమస్య లేకుండా ఈ విద్యుత్ సబ్స్టేషన్కు బందరు, చల్లపల్లి 2 ఫీడర్ల నుండి కనెక్షన్ ఇచ్చామన్నారు. దీంతో రుద్రవరం టి డ్కో గహాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు మిగిలిన ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్య తీరిందన్నారు. మచిలీపట్నం నగరంలో వోల్టేజ్ సమస్యను తీర్చడానికి మరో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించామని, అందులో విద్యుత్ శాఖ కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిడిసిఎల్ ఎస్‌ఈ సత్యానందం, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గాప్రసాద్ నాని, కార్పొరేటర్లు రాము, సమతా కీర్తి, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

అవనిగడ్డలో 6.2 సెంటీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో దివిసీమ ప్రాంతంలోని అవనిగడ్డలో గత రెండు రోజులుగా 6.2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇటీవల ఒక్కసారిగా రెండు గంటల కుంభవష్టితో 13.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతోపాటు పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై పంట పొలాలు ముంపుకు గురయ్యాయి. అయితే ఈసారి 26, 27 తేదీల లో రెండు రోజులపాటు చిరుజల్లులతో వర్షం పడగా గురువారం ఉదయానికి 6.2 సెంటీమీటర్లుగా నమోద యింది. దీనితో నీళ్లు లేక ఎండిపోతున్న పంట పొలాలకు ఈ వర్షం ప్రాణం పోసినట్టు అయింది.

కాల్వలో పడి తాపీమేస్త్రి మృతి

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని కే కొత్తపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు కాలవలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని కే. కొత్తపాలెం గ్రామంలోని తాపీ పని చేసుకుని నివాసం ఉంటున్న మత్తి రమేష్ (55) ఈనెల 25 తేదీ రాత్రి సమయంలో కేఈబీ కెనాల్ కాలవ వద్ద కాళ్లు కడుక్కోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలవలో పడిపోయాడు. కాగా 27వ తేదీ 9 నెంబర్ కాలవలో చిన్న యదర వద్ద రమేష్ మతదేహం దొరికిందని ఎస్ఐ తెలిపారు. మతుడు రమేష్‌కి ఇద్దరు పిల్లలు ఉండగా భార్య గతంలోనే చనిపోయింది. కుమారుడు మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

నాగేశ్వరరావు మాస్టారు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన మొవ్వ నాగేశ్వరరావు మాస్టారు బుధవారం రాత్రి మృతిచెందారు. నాగేశ్వరావు మాస్టారు మొవ్వ, కాజా, శ్రీకాకుళం, కొడాలిలో హైస్కూలలో లెక్కల మాస్టారుగా ఎంతోమంది విద్యార్థులకు గణితంలో నిష్ణాత్ములుగా తయారు చేశారు. 2007 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును కూడా అందుకున్నారు. నాగేశ్వరరావుకు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రావెల కృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల టిడిపి నేత రావెల కృష్ణ వర్ధంతిని రావెళ్ల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అట్టహాసంగా గురువారం నిర్వహిం చారు. మంగళాపురంలో రావెల కృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా బయలుదేరి మేకవారిపాలెం ఆర్కే కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని కష్ణ సంస్మరణ సభ ను నిర్వహించారు. టిడిపి అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు కనకపర్తి శ్రీనివాసరావు, మాజీ సంఘం గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గోపీచంద్, యువనేత మండలి వెంకట్రామ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 మంది చల్లపల్లి పంచాయతీ పాశుద్ధ కార్మికులు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థిని విద్యార్థులకు, టిడిపి కార్యకర్త వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10వేలు మొత్తంగా రూ. 38 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సేవా సమితి కార్యదర్శి రావెళ్ల ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావెళ్ల కష్ణ సతీమణి సుజాత, డిసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినంపూడి భాను ప్రకాష్, టిడిపి మండల అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరు రోడ్డులోని ఫాదర్ బియాంకి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు ఉయ్యూరు రోటరీ ఐ సెంటర్ వైద్యులు విద్యార్థులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాదాల సురేష్, కార్యదర్శి కేశవరావు, కోశాధికారి రవికుమార్, సభ్యులు సనక సుబ్బారావు, రాంబాబు, పాఠశాల ఉపాధ్యయులు, తదితరులు పాల్గొన్నారు.

LEPAKSHI HANDICRAFTS EMPORIUM
GANDHI NAGAR, VIJAYAWADA - 520 003.
No : LHE/VJA/GSB/1/2025-26 **SHORT TENDER NOTICE** Date : 29-08-2025
The Andhra Pradesh Lepakshi Handicrafts Emporium, Vijayawada, Invites Tenders for Designing, Developing and setting up of Octonum Stalls and Museum Infrastructure for Gandhi Shilp Bazaar Exhibition and State Design Competition Awards at Amma Kalyana Mandapam, Vijayawada. The last date for submission of bid: up to 05:00 PM on 03-09-2025. For further details please visit : www.lepakshihandicrafts.gov.in
Sd/- Manager, Lepakshi Handicrafts Emporium.

అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం

- బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు వామపక్ష నాయకుల నివాళి

జగ్గయ్యపేటలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న నేతలు

బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో దశ విద్యుత్తు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వామపక్ష నాయకులు తెలిపారు. బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లకు నివాళులర్పిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభలు, ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విజయవాడ సిటీ : సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో మహంతిపురం ఖాదర్ సెంటర్లో బి.సత్యబాబు మాట్లాడుతూ.. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇవి నారాయణ, నగర కమిటీ సభ్యులు పి రాజు, ఎస్ డి కరిముల్లా, సిపిఎం సీనియర్ నాయకులు జి సుబ్బారెడ్డి, స్థానిక పెద్దలు కె విజయ్, సూర్యనారాయణ,ఎండి రిజ్వాన్, వి సాంబశివరావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఉద్యమ వీరులకు నివాళులర్పించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎటిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్కరణలతో ప్రభుత్వం కార్పొరేట్ల జేబులు నింపుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కుంటుబడిదని.. అమరవీరుల స్ఫూర్తితో మరో దశ విద్యుత్తు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ విఠల్ రావు, సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి యం మహేష్, టౌన్ కమిటీ సభ్యులు ఇ కొండలరావు, ఎల్ పార్వతి, కె బేబీ సరోజిని, పార్టీ సభ్యులు పి కవి, వి రామారావు, ఎస్.పాపయ్య, పి అంజలి, ప్రభావతి, ఆర్ మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: విస్సన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విస్సన్నపేట సిపిఎం శాఖ కొత్తపేట తాతకుంట్ల గ్రామంలో విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు సిపిఎం నాయకులు కే ధనలక్ష్మి రామకష్ణ లాలయ్య సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు రాము భాష మురళీకష్ణ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం జరిగిన విద్యుత్ అమరవీరుల దినోత్సవంలో మృతి చెందిన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాముల చిత్ర పటాలకు సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వరరావు, పి. శ్రీనివాసరావు, ఎస్.సురేష్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ రవి, ఎం చింతయ్య, ఎం.తిరుపతిరావు, కె.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పివి ఆంజనేయులు మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, లంక వెంకటేశ్వరరావు, సిహెచ్ సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు బుద్ధారపు వెంకటరావు, వి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం కంభంపాడులో జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆ నందరావు మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, ఆళ్ల అమ్మి రెడ్డి, రావుల రామకష్ణ, గోపయ్య, జమలయ్య, పంబి వెంకటేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మయ్య, కఠారు వెంకటేశ్వరావు, బెనర్జీ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

వీరులపాడు : వీరులపాడు మండలంలోని ఈర్లపాడు గ్రామంలో విద్యుత్ అమరవీరులకు నివాళు లర్పించారు. రాష్ట్రంలో ప్రజలపై పెడుతున్న బారాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, అమరవీరుల ఆశయాలు నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, సిపిఐ నాయకులు చంద్రమోహన్, ఎంపిటిసి సభ్యులు మండూరి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న బోయి సత్యబాబు

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నైనవరంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ వెంకటేశ్వరరావు, రూరల్ మండలం కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, సట్టు శ్రీనివాసరావు,చప్పిడి రాంబాబు, మాతంగి నాగమల్లేశ్వరరావు,మగడా సురేష్,అజయ్, అనిల్,దుర్గారావు, కోటేశ్వరావు, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: విద్యుత్తు భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి సన్నద్ధం కావాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వత్సవాయి గాంధీ పార్క్ సెంటర్‌లో అమరవీరలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.హెచ్ హనుమంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రాము, మండల కమిటీ సభ్యులు కె.చిన్న వెంకటేశ్వర్లు, వై.వెంకటరత్నం, బి.పుల్లయ్య, షేక్ ఉద్దండు, కె.కోటయ్య పి.వెంకయ్య, ఆర్.దేవయ్య, ఆర్.రాజు, సురేషు, జాను తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ గాంధీ సెంటర్‌లో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుబ్బారావులు మాట్లాడుతూ విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి కె.గోపాల్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, నాయుకులు సయ్యద్ ఖాసీం, జి.గోపినాయుక్, వి. రవిశేఖర్,లాజర్, కరి వెంకటేశ్వరావు, వి. ఏసోబు, సిపిఐ నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, షేక్ మహమ్మద్ నందిగామ మండల కార్యదర్శి , హనుమంతరావు రాంబాబు షేక్ మౌలాలి, పాల్గొన్నారు.

విజయవాడ : కృష్ణలంక 22వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలకు మోయలేని భారాలు వేస్తున్నారని, విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నగర కమిటీ సభ్యులు కాయల కుమారి, 22 డివిజన్ పార్టీ కార్యదర్శులు కాయల లక్ష్మణరావు, వాజా శ్రీనివాసరావు, టి తాండవ కృష్ణ పాల్గొన్నారు. రాణిగారితోట సుందరయ్య గ్రంథాలయంలో తూర్పు సిటీ కార్యవర్గ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, నాయకులు కోటిరెడ్డి, కృష్ణ , ఆదాం, బసవయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో పాల్గొన్న నేతలు

సుస్వరాలు పల్లవించిన వీణావాదనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం దుర్గాపురంలోని సమితి కార్యాలయంలో సుప్రసిద్ధ వైణిక విద్వాంసుడు ధూళిపాల శ్రీనివాస్ వీణావాద్యం సునాదంతో సుస్వరాలను పల్లవింప చేస్తూ ఆద్యంతం ప్రతిభాన్వితంగా ఆయన అపార అనుభవాన్ని చాటుకుంది. సంస్థ కార్యదర్శి సివి రావు పర్యవేక్షణలో వైస్ చైర్మన్ చిట్టా రామలక్ష్మి నిర్వహణ చేశారు. వైణికులు శ్రీనివాస్ తన వాద్యాన్ని గౌళ రాగంలో శ్రీ మహాగణపతి రవతు మామ్ కృతితో ప్రారంభించి వరుసగా బహుదారిలో బ్రోవభారమా, రంజనిలో దుర్మార్గచరాధముల, శంకరాభరణంలో స్వరరాగ సుధారస (ప్రధానాంశం), పిబరే రామరసం, బందావని రాగంలో మంగళంపల్లి థిల్లానాలను రాగంలో, నెరవులో, స్వర కల్పనలో తనదైన బాణీని కనబరుస్తూ ప్రతిభాన్వితంగా వాయించి సంగీత శ్రోతలపై సుస్వరాల జల్లును వర్షింప చేస్తూ సమ్మోహన పరిచారు. వీరికి అంతే ధీటుగా వయొలిన్‌తో హెచ్.ఎన్ భాస్కర్, మృదంగంతో పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్, ఘటంతో ఎస్ కార్తీక్‌ల సహకారం వారి ప్రజ్ఞను చాటుకుంటూ వీణావాద్యానికి నిండుదనాన్ని చేకూర్చింది. ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ తదితరులు విచ్చేసి విద్వాంసులను అభినందిస్తూ సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.

క్రీడా ప్రోత్సాహకాలు విడుదల

- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 4.9 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి రాష్ట్రంలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ. 4.9 కోట్ల బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధి పొందిన క్రీడాకారులు

కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాథియా ఆల్మస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహితి, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబూ, గంపా ఆదిత్య వరుణ్, వి.మౌనిక, నాగ జ్ఞానదివ్య ఉన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా మోస్మి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ట్రైనింగ్ క్లాస్‌లకు వెళ్లడంతో ఆమె స్థానంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా ప్రస్తుతం ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న మోస్మి గనియ నియామకం అయ్యారు. దానికి సంబంధించిన ఉత్తర్వులు గురువారం విడుదలయ్యాయి. ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా నియామకమైన మోస్మిని పలువురు అభినందనలు తెలిపారు.

ఎస్‌బిఐ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అతిపెద్ద ప్యూర్ ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు అయిన ఎస్బిఐ కార్డ్, స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా 'ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ క్రెడిట్ కార్డ్'ను విడుదల చేసినట్లు ఫ్లిప్‌కార్ట్ ఆఫీసర్ కల్యాణ్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ ఎస్‌బిఐ కార్డ్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలతో జాగ్రత్తగా రూపొందించబడిందన్నారు. వివేకవంతులైన కస్టమర్లు తమ కొనుగోళ్లలో ఎక్కువ భాగంపై బహుమతితో కూడిన షాపింగ్ అనుభవాన్ని దీని ద్వారా పొందగలరని, ఈ ఆవిష్కరణ ఎస్బిఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్ కొనుగోలుదారులకు ఎక్కువ విలువ, సౌలభ్యం, అధికారిక క్రెడిట్ యాక్సెస్‌ను అందిస్తుందని తెలిపారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్, ఫర్నిచర్, ఉపకరణాలు, గృహోపకరణాలు, ప్రయాణ బుకింగ్‌లు, మరిన్నింటితో సహా ఫ్లిప్‌కార్ట్ అంతటా విస్తృత శ్రేణి ఉత్పత్తులు, సేవలలో కొనుగోళ్లు చేయడానికి వినియోగదారులు రివార్డింగ్ విలువ ప్రతిపాదనను ఉపయోగించుకోవచ్చు అని అన్నారు.

ఎఐ డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, గెలాక్సీ సాధికారత కార్యక్రమాన్ని ప్రారంభించింది. అని సంస్థ ఇంచార్జి కె. సుభాష్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎఐ ఆధారిత ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఆధునిక డిజిటల్ సాధనాలు, బోధన పద్ధతుల్లో నైపుణ్యం పొందేలా చేసి, తరగతి గదులను మార్చడమే దీని లక్ష్యమని అన్నారు. భారతదేశ ఆర్థిక, విద్యా కేంద్రంలో ప్రారంభమైన ఈ విస్తరణ, అభ్యాస పర్యావరణంపై శాశ్వత ప్రభావాన్ని సృష్టించాలనే శామ్‌సంగ్ దృష్టిని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

విద్యుత్ ఉద్యమ అమరవీరులకు నివాళి

ఉయ్యూరులో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

బషీరాబాద్ విద్యుత్ ఉద్యమ అమరుల జ్ఞాపకార్థం ప్రతిజ్ఞ దినోత్సవాలు గురువారం కృష్ణాజిల్లా వ్యాప్తంగా జరిగాయి. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, ఉయ్యూరులో జరిగిన కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు తదితరులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : విద్యుత్ వినియోగ దారులపై ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, అదనపులోడు పేరుతో అదనపు భారాల వసూలు నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. గురువారం మచిలీపట్నం నవకల సెంటర్లో బషీరాబాద్ విద్యుత్ ఉద్యమ అమరుల జ్ఞాపకార్థం ప్రతిజ్ఞ దినోత్సవం జరిపారు. మచిలీ పట్నం వామపక్షాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లకు బిగించడం ద్వారా విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తూ అదే సమ యంలో సామాన్యులపై అదనపు భారాలు వేస్తుందన్నారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం పూర్తిగా విరమించు కోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన బషీర్బాగ్ కాల్పుల్లో మరణించిన ఉద్యమ పోరాట యోధులు ను పూర్తిగా తీసుకోవాలన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు, బూర సుబ్రహ్మణ్యం, చిరువోలు జయరావు, టి చంద్రపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై అధికమైన విద్యుత్ వడ్డనకు ప్రభుత్వం సిద్ధమైందని స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకంచాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. గురువారం 25 ఏళ్ల క్రితం విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లకు జోహార్లు అర్పించే కార్యక్రమం ఉయ్యూరు 15వ వార్డులో జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో హరిబాబు మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో మోడీ, అదానీలకు కార్పొరేట్ సంస్థలకు అడుగులకు మడుగులొత్తి మరలా సామాన్య ప్రజలపై విద్యుత్ భారాలు విధించటంపై సంఘటితంగా ఎదురించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాటి విద్యుత్ ఉద్యమం ప్రభావంతో ఈ 25 ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్యుత్ చార్జీలు పెంచే యోచనకు సాహసించలేదని, మరలా చంద్రబాబు ప్రభుత్వం పెంచే మార్గానికి తెర తీస్తే మరలా వామపక్షాలన్నీ ఏకమై ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుడతారని ఆయన హెచ్చరించారు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే శివ నాగేంద్ర, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పి పవన్, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్, సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు, బి కీర్తి పాల్గొన్నారు. అలాగే ఉయ్యూరు మండలంలోని కలవపాముల బస్ స్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.పవన్, సిపిఎం కలవ పాముల శాఖ కార్యదర్శి జాన్ కోటయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే కాటూరు గ్రామంలో జరిగిన కార్యక్ర`మంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివ నాగేంద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ సిపిఎం నాయకులు అన్నే సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండలంలోని 10 గ్రామాల్లో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ , ప్రతిజ్ఞ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు హాజరయ్యారు. ముస్తాబాద, చనుపల్లివారి గూడెం, సూరం పల్లి, గన్నవరం తదితర గ్రామాల్లో కూడా నిర్వహించారు.

అలాగే గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో వామపక్ష నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కె వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ జోషి, అనుమోలు వెంకటేశ్వరరావు, పటాన్ సర్దార్, సూరగని సాంబశివరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని మండలంలోని ఉంగుటూరు, తేలప్రోలు, మానికొండ, వెన్నూతల, తుట్టగుంట, పెద్ద ఆవుటపల్లి తదితర గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, పార్టీ మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు మాగంటి సాంబశివరావు, తెల్లాకుల వెంకట రామ్మోహన్రావు, సలీం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి** : విద్యుత్ నిలువు దోపిడీ ఆపాలని, ప్రమాదక స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్ర రావు డిమాండ్ చేశారు. గురువారం చల్లపల్లిలోని ప్రధాన సెంటర్‌లో విద్యుత్ ఉద్యమ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. సీపీఐఎంఎల్ నాయకులు పరుచూరి జనార్ధన్ జన్ను జగన్, ఈ పూరి రాంబాబు, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండేపూడి నాగభూషణ్‌రెడ్డి భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అమరుల వీరుల దినోత్సవాన్ని నిర్వ హించి మాట్లాడారు. సిపిఐ నాయకులు పోతురాజు నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు జి కుమారి, నాయకులు వి శివశంకర్, వి జానుమోజెస్, పి దుర్గారావు పాల్గొన్నారు.అలాగే సిపిఎం పెనమలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పోరంకి సెంటర్లో, యనమలకుదురు రెండు సెంటర్లలో, వణుకూరు సెంటర్లో అమరవీరుల కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి షేక్ కాసిం, శాస్త్రి, పాతాళ లక్ష్మి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : మండలంలోని గరికపర్రు గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి. పవన్, గుడిసె బుల్లియ్య, ఖమ్మం కొండల బాబు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి బంటుమిల్లి** : బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్‌లో బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరుల జ్ఞాపకార్థం ప్రతిజ్ఞ దినోత్సవం జరిపారు. వామపక్షాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి, మాజేటి శివ శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ నాయకులు లంక దాసుల అజయ్ ఘోష్, సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ సభ్యులు పొదిలి వెంకన్న, నావిశెట్టి కష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ సభ గురువారం పామర్రు సిఐటియు కార్యలయంలో జరిగింది. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓడుగు గంగాధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక సుందరయ్య భవనంలో గురువారం భాషిర్బాగ్ విద్యుత్ అమరవీరులకు వామపక్ష నాయకులు ఆర్‌సిపి రెడ్డి, గూడపాటి ప్రకాష్‌బాబుల ఆధ్వర్యంలో నివాళు ళ అర్పించారు. సభ్యులు సిహెచ్ సత్యనారాయణ, వి.సుధాకర్, ఎంసిపిఐ డివిజన్ కార్యదర్శి కొమ్ముల సురేష్, లంకా సురేంద్ర, రజిని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, కెవిపిఎస్ నాయకులు ఎస్.రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- మోపిదేవి** : విద్యుత్తు ఉద్యమ అమరవీరులకు మోపిదేవిలో గురువారంఘన నివాళులర్పించారు. మోపిదేవి సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్. రాజశేఖర్, మండల సిపిఎం నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు, ఆటో కార్మికులు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

కంకిపాడు మండలంలో...

గన్నవరంలో...

ఎడ్లలంకలో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని కృష్ణానది వరదలతో ఇబ్బందులుపడుతున్న పాతఎడ్లలంక గ్రామస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా మని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సి ఈ విజయభాస్కర్ తెలిపారు. గురువారం సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారులు ఎడ్ల లంక దివి చుట్టూ నెలకొన్న నది కోత సమస్యను పడవలో గ్రామం చుట్టూ తిరిగి పరిశీలించారు. దివిలోకి వెళ్లి ఇటీవల పలు గహాలు, చెట్లు, పడిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. దివి వాసులతో మాట్లాడి వారి సమస్యలు అభిప్రాయాలు నది కోతకు గురవుతున్న క్రమం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు తమకు అవనిగడ్డలో ప్లాట్లు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఈ విజయభాస్కర్ మాట్లాడుతూ బ్రహ్మపుత్రా నది వద్ద ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనేందుకు జియో ట్యాబ్, జియో బ్యాగ్ జియో గ్రాయిన్స్ తరహా ఏర్పాట్లు చేస్తూ ఉంటామన్నారు. ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లు చేసి అంశం ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్య శాశ్వత పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ ఎస్ ఈ జి శివకుమార్ రెడ్డి, కష్ణా డెల్టా సిస్టం సీఈ రాంబాబు, ఇరిగేషన్ ఎస్ ఇ ఆర్ మోహన్ రావు, కేసీఈ ఈ రావెళ్ల రవి, కిరణ్ ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

కలవపాముల పిఎసిఎస్‌లో రికార్డుల తనిఖీ

- యూరియా అమ్మకాల్లో బయపడుతున్న అవకతవకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కలవపాముల పీఏసీఎస్‌లో రికార్డుల తనిఖీ కొనసాగుతుంది. పీఏసీఎస్లో యూరియా అమ్మకాల్లో అవకతవకలు బయల్పడడంతో రెవిన్యూ, వ్యవసాయశాఖ, సివిల్ సప్లై అధికారుల బందం రెండురోజులుగా రికార్డులు, అమ్మకా లకు సంబంధించి బిల్లు పుస్తకాలు తనిఖీచేపట్టారు. ఉయ్యూరు ఆర్డీవో హేలాషారోన్, గన్నవరం ఏడీఏ సునీల్, తహసీల్దార్ సురేష్ కుమార్, మండలవ్యవసాయ అధికారి బి. నిస్సీగ్రేస్ పీఏసి ఎస్ లో జరుగుతున్న రికార్డుల తనిఖీని పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ యూరియా అమ్మకాలకు సంబంధించి రికార్డులు క్షుణ్ణంగా తనిఖీచేసి అవకతవకలకు బాధ్యులైన వారిపై కేసునమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా సంవత్సరాల తరబడి పీఏసీఎస్ లో అవకతవకలు జరిగినట్టు తనిఖీల్లో బయట పడుతున్నట్టు సమాచారం.

రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్డీవో హేలాషారోన్, ఏడీఏ సునీల్

క్వాంటం వ్యాలీతో ఉపాధి అవకాశాలు

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీతో పుష్కలంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన ఇంటర్ హ్యాకాథన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్వాంటం వ్యాలీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దమొత్తం లో నిధులు కేటాయిం చిందన్నారు. అమరావతికి అత్యంత సమీపంలో కష్ణా విశ్వవిద్యాలయం ఉండటం ఒక శుభపరిణామం అని, అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకాథన్ 2025 కార్యక్రమం ద్వారా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, కంప్యూటర్ సైన్స్ డీన్ ఆచార్య వైకే సుందర కష్ణ, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్వాంటం కంప్యూటర్ అనుబంధ ప్రశ్నలకు పరిష్కార మార్గాలు సూచించారు.

30న గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 30 శనివారం గుడివాడలోని ఏఎన్ఆర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెటిరో ల్యాబ్స్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, మెకనర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, బిగ్ సి మొబైల్స్, జె సి గ్రాఫిక్స్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ర్యాపిడో వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, బి.ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, మరిన్ని వివరాలకు 96666 54641, 98488 19682 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

మోపిదేవి తహశీల్దారుగా హరినాథ్

ప్రజాశక్తి-మోపిదేవి : కేంద్రమైన మోపిదేవి తాసిల్దార్‌గా ఎం. హరినాథ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీ విద్య మంగళగిరి సీసీఎల్ ఆఫీస్కు వెళ్ళగా, ఇప్పటివరకు చల్లపల్లి తాసిల్దారు వనజాక్షి ఇంచార్జ్ తాసిల్దారుగా విధులు నిర్వహించారు. గతంలో హరినాథ్‌బాబు మోపిదేవి తాసిల్దార్ కార్యాలయంలో (ఆర్ ఐ) రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్‌కు వీఆర్వోలు వీఆర్ఏలు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా పలు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో నగర వాసులు పలు ఇబ్బందులకు గురయ్యారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో భారీ వర్షాలు కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. రంగాపురం గ్రామ పంచాయతీ శివారు తాడిగూడెం – ఓబులాపురం గ్రామాల మధ్య వరద కారణంగా ప్రమాదకరంగ మారింది. దీంతో స్థానికులు మందస్తుగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాక్టర్‌లను అడ్డుపెట్టి రాకపోకలను ఆపేశారు. అలాగే నరుకుళ్ళపాడు గ్రామ పంచాయతీలో ఓబులాపురం – నరుకుళ్ళపాడు మధ్య ఉన్న వాగు నీటి ప్రవాహంతో ప్రమాదకరంగా మారింది.

మైలవరం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తోడు ఎగువ నుంచి వచ్చిన వరదలతో వెల్వాడం బ్రిడ్జి వద్ద బుడమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. పత్తి చేలల్లో వర్షం నీరు నిల్వ ఉండటంతో పత్తి దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. ఎర్ర చెరువు సమీపంలోని కాలువ కట్ట పోర్లటంతో మైలవరం నుండి పొందుగల వెళ్లే రహదారిపైకి వర్షపు నీరు ప్రవహించింది. దీంతో కొంతసేపు రాకపోకలు స్తంభించాయి.

జి కొండూరు : మండలంలోని కందులపాడు అడ్డరోడ్డు వద్ద ఉన్న బుడమేరు వాగు పొంగి తాత్కాలిక వంతెనపై వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో గురువారం వెలగలేరు, కందులపాడు విజయవాడ మీదగా వచ్చే వాహనాలు జి కొండూరు వైపు రావడం పూర్తిగా నిలిపివేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు దాటికి 300 క్యూసెక్కుల నీటితో వాగు ప్రవహిస్తోంది. బుడమేరు రెగ్యులేటర్ను, పందులపాడు వద్ద శిథిలావస్థలో ఉన్న వంతెనను పరిశీలించిన కలెక్టర్ పరిశీలించారు.

వీరులపాడులో రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరద

రెడ్డి గూడెంలో వరద ఉధృతి

గంపలగూడెం: గంపలగూడెం కట్టలేరు పై వరద పరవళ్ళు తొక్కుతోంది. తిరువూరు మార్గాన సాయిబాబా గుడి వద్ద, చింతలపాడు సమీపాన ఉన్న గుర్రపు వాగులు పొంగుతున్నాయి. గంపలగూడెం నుండి గోసవీడు మార్గాన అమ్మిరెడ్డిగూడెం సమీపంలో ఉన్న మొగిళ్ళ వాగు పొంగటంతో రాకపోకలు లేవు. కొనిజర్ల–నెమలి గ్రామాల మధ్య ఉన్న వాగు పై ప్రవహిస్తున్న నీటి ప్రవాహంతో దైవదర్శనానికి తావు లేకుండా పోయింది.

వీరులపాడు : వైరా కట్టలేరు వైరా కట్టలేరకు వరదరాటంతో దాములూరు పల్లంపల్లి గ్రామాలకు రమణ సౌకర్యం లేకపోవడంతో వివిధ గ్రామాల్లో వెళ్లే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. జుజ్జురు చట్టంవరం గ్రామాల మధ్య వాగు వరద రాటంతో ఈ రహదారి గుండా వెళ్లే ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు గురయ్యారు. ఏనుగడ్డ వాగు పెద్ద ఎత్తున వరదరాటంతో పెద్దాపురం గుడి మాధవరం జుజ్జూరు రంగాపురం గ్రామాలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

తిరువూరు : 13వ వార్డు మధిర రోడ్డు దళితపేటలో డ్రెయినేజీ వ్యవస్త లేకపోవడంతో వర్షం నీళ్ల ఇళ్ళలోకి రావడంతో బాధిత ప్రజలు బయటకు పంపటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. దారా పూర్ణయ్య టౌన్షిప్‌లో వరద ఉరుకులు పెడుతుంది. చౌటపల్లి వెదుళ్ల వాగు బ్రిడ్జి పై నుండి వరద ప్రవహించటంతో రాకపోకలు నిలిచిపోయాయి. మధిర రోడ్డులో చింతలపాడు వద్ద గుర్రపువాగు అలుగు పొంగి ఉధృతంగా ప్రవహించటంతో గంపలగూడెం, తిరువూరుకు రాకపోకలు నిలిచిపోయాయి.

నందిగామ : అకాల వర్షాలకు నందిగామ మండలంలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

నందిగామ– చందర్లపాడు రోడ్డులో నల్లవాగు పొంగి ప్రవహిస్తుంది. నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా–కట్టలేరు–మునేరు పొంగి వంతెనపై ప్రవహిస్తున్నాయి. నందిగామ–వీరులపాడు మండలాలకు రాకపోకలు స్తంబించాయి. అకాల వర్షాలకు నందిగామలో జాతీయ రహదారి పూర్తిగా గుంటలు పడి చెరువును తలపిస్తున్నాయి. హైవే గతుకుల్లో పడి కమాన్ కట్టలు విరిగి లారీ నిలిచిపోయింది. నందిగామ పట్టణ శివారు అంబారుపేట క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే ప్లై ఓవర్ పక్కన హైవే రోడ్డు రెండు అడుగుల గుంటల మయంతో చెరువును తలపిస్తుంది. గురువారం సాయంత్రం మహారాష్ట్రకు చెందిన లారీ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చిన సమయంలో గతుకుల్లో పడి కమాన్ కట్టలు విరిగి లారీ ఆగిపోయింది.

సిపిఎం నాయకులు నాగేశ్వరావు మృతి

ప్రజాశక్తి–విస్సన్నపేట

విస్సన్నపేటలోని వేమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు సురా నాగేశ్వరరావు (75) బుధవారం మధ్యాహ్నం తిరువూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సురా నాగేశ్వరరావుకు భార్య కుమారుడు ఉన్నారు. నాగేశ్వరరావు మృతి విషయం తెలిసిన వెంటనే సిపిఎం నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మృతదేహంపై సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. వేమిరెడ్డిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి మోరంపూడి రామారావుకు పూలదండ వేసి నివాళులర్పించారు. సురా నాగేశ్వరరావు చనిపోవటం పార్టీకి తీరని లోటని అన్నారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ బిఆర్ తులసిరావు నాగేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామ మాజీ ఉపాధ్యాయ సంఘం నాయకులు రావి నరసింహారావు, సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు పొట్రు రాంబాబు వేమిరెడ్డిపల్లి, గ్రామ ప్రముఖులు నాగేశ్వరరావు మృతికి నివాళులర్పించారు.

వరద ప్రాంతాల్లో తహశీల్దార్ పర్యటన

ప్రజాశక్తి – రెడ్డిగూడెం

రెడ్డిగూడెంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం తహశీల్దార్ జె.సుశీలా దేవి పరిశీలించారు. రైతులకు, ప్రజలకు పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. కోతులవాగు రెడ్డిగూడెం, పెద్దచెరువు రంగాపురం, పెద్దచెరువు, అలుగువాగు, మద్దులపర్వ, కట్టలేరు వాగు, నరుకుళ్లపాడు, కూనపరాజుపర్వ వాగులు చెరువులు, ఎన్.ఎస్.పి కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి – ఇబ్రహీంపట్నం

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు ఎగువ ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు, జూపూడి చిన్న లంక గ్రామాల్లో వరదని సబ్ కలెక్టర్ చైతన్య, మండల తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

విఆర్‌ఒకు డిఎస్‌సిలో రెండు ఉద్యోగాలు

ప్రజాశక్తి–గంపలగూడెం

గంపలగూడెం మండలం పెదకొమెర గ్రామానికి చెందిన జక్కా రామకృష్ణ డిఎస్‌సిలో రెండు ఉద్యోగాలకు అర్హత పొందారు. గత 12 ఏళ్ళుగా రామకృష్ణ రెవెన్యూ శాఖలో విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉద్యోగానికి సంబంధించి జిల్లాలో 39వ ర్యాంకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ విభాగంలో జోనల్ ర్యాంకు 25 సాధించి రెండింటిలోనూ అర్హత సాధించారు.

వత్సవాయి ప్రజాశక్తి విలేకరి రత్నబాబుకు పితృవియోగం

ప్రజాశక్తి–జగ్గయ్యపేట

వత్సవాయి ప్రజాశక్తి విలేకరి కరిశ రత్నబాబుకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి కరిశ కుటుంబరావు (84) వయోభారంతో గురువారం పట్టణంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య సరోజిని, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు రత్నబాబు న్యాయవాదిగా, ప్రజాశక్తి విలేకరిగా, ఎల్‌ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు ఆధాం పాస్టర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబరావు అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన కన్నవీడులో శుక్రవారం జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

హామీలను అమలు చేయాలి

● ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి–చందర్లపాడు

ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీలకు, ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిఐటియు మండల అధ్యక్షులు ఈదర కమల అధ్యక్షతన 6వ మండల మహాసభ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... ఆశాలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు చేయాలని, అంగన్వాడీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, నాయకులు వేల్పుల ఏసోబు, మండల అధ్యక్షురాలు ఈదర కమల, ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు చందర్లపాడు మండల కన్వీనర్‌గా ఈదర కమలను ఎన్నుకున్నారు. కో కన్వీనర్‌గా సుజాత, సభ్యులు సభ్యులుగా వేమవరపు పిచ్చమ్మ, దేవుళ్ళ వెంకటేశ్వరావు, సుందరమ్మ, వేల్పుల రాణి, జి కొండ, సరోజిని, తోట రామారావు, అరిగెల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

రైతులు ఆందోళన చెందొద్దు : శశికళ

ప్రజాశక్తి–విస్సన్నపేట

యూరియా సంక్షోభం దృష్ట్యా రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయక సంచాలకులు కె శశికళ తెలిపారు. విస్సన్నపేట మండల రైతులకు, ఎరువుల దుకాణదారులకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు గురువారం ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక రైతుకి ఒక యూరియా కట్టను మాత్రమే ఇవ్వాలని, అధిక ధరలకు యూరియా అమ్మినా, అవసారానికి మించి ఎక్కువ బస్తాలు యూరియా విక్రయించినా చర్యలు తప్పుని హెచ్చరించారు.

మంచినీటి పంపులకు శంకుస్థాపన

ప్రజాశక్తి–కంచికచర్ల

కంచికచర్ల అంబేద్కర్ కాలనీలో మండల పరిషత్ నిధులతో రెండు బోరు పంపులకు ఎంపిపి షేక్ మలక్ బషీర్ శంకుస్థాపన చేశారు. ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ చొరవతో కాలనీలో రెండు బోరు పంపులు వేయటానికి మండలం పరిషత్ నిధులు కేటాయించారు. గురువారం ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్‌తో కలిసి బోర్లు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు చట్టి పద్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి–జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన షేక్ జాన్ బాషా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి తగిన స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సిఫార్సు లేఖ ద్వారా సిఎం సహాయనిధికి అభ్యర్థించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.1,75,000 విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసింది. సిఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తన నివాసంలోనే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి దశరథ జనార్ధన్, షేక్ కలాం సాహెబ్, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి–జగ్గయ్యపేట

మండలంలోని గండ్రాయి, జగ్గయ్యపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. బిల్ బుక్స్ తనిఖీ చేశారు. గోడౌన్‌లోని నిల్వల్లో తేడాలు ఉండడం వలన 3 లక్షల పదివేల రూపాయలు విలువ చేసే కాంప్లెక్స్ ఎరువులను 6ఎ కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ మహమ్మద్ ఉమర్, కానిస్టేబుల్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి పాల్గొన్నారు.

వికలాంగులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి–జగ్గయ్యపేట

పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య స్వయంగా పంపించిన అల్పాహారాన్ని జగ్గయ్యపేట పట్టణ సమన్వయకర్త మైనేని రాధా చేతులమీదుగా వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల పట్ల అభిమానం చూపిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మైనేని రాధాలకు కృతజ్ఞతలు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల

పశువైద్యశాల భవనం నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పశువుల వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితిలో ఉందని ప్రభుత్వం తక్షణమే నూతన భవనం ఏర్పాటుకు కృషి చేయాలని భవిష్యత్ భద్రతా దళం వ్యవస్థాపకులు వైవి మురళీకృష్ణ.. ఆర్‌డివో, మున్సిపల్ కమిషనర్, డియస్‌పిలను గురువారం ఒక ప్రకటనలో కోరారు. పశువుల ఆసుపత్రి ప్రస్తుతం దయనీయ పరిస్థితిలో ఉందని, పగిలిపోయిన పిల్లర్లు, పెచ్చులు ఊడిపోయిన పై కప్పు క్రింద వైద్య శాల సిబ్బంది, వైద్యులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు అక్కడే ఉండి పశువులకు వైద్యం చేయించుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో భవనానికి ప్రమాదం పొంచి వుందని, ఏ క్షణమైనా కూలిపోయి ప్రాణ నష్టం జరగవచ్చునన్నారు. ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనాన్ని నిర్మించాలని కోరారు.

కోడూరు మండలంలో కార్డులు అందిస్తున్న దృశ్యం

స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి కొండిపర్రులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నూకవరపు వీరాంజనేయులు, వీఆర్వో అనిత తో కలిసి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు పసుపులేటి విజయ్ కుమార్, ముదునూరు సువర్ణ రాజు, గ్రామ జనరల్ సెక్రెటరీ ఏకుల చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోడూరు : వ్యవస్థలో పారదర్శకతను పెంచి, లబ్ధిదారులు సులభంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం నూతనముగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు గురువారం స్థానిక పార్టీ నేతలతో వేటపాలెం, మందపాకల, పోటు మీద, ఇస్మాయిల్ బేగ్ పేట గ్రామాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూత బోయిన శ్రీనివాసరావు, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి రాజేష్, కొక్కిలిగడ్డ జాన్

చినముత్తెవిలో తాగునీటి ఇబ్బందులు

- వాటర్ ట్యాంక్ లోపల తుప్పుపట్టిన ఇనుపచువ్వలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం చినముత్తెవి గ్రామంలో సుమారు 500 కుటుంబాలకు తాగునీరు సరిగ్గా రానందున ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. గత పది రోజుల నుంచి కృష్ణానది కి భారీ వరద వల్ల ఐలూరు నుంచి పైపుల ద్వారా వచ్చే తాగునీరు కూడా మురుగుగా, ఎర్రగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐలూరు నుండి నిడుమోలు వరకు పైపులైనుకు లీకులు ఎక్కడున్నాయో సరిచేసి మురుగునీరు లేకుండా ప్రజానీకానికి తాగునీరు అందించాలని సిపిఎం నాయకులు కోరుతున్నారు. చినుముత్తేవి గ్రామంలో ప్రజలకు నీటి సరఫరా చేయటానికి గత 30 సంవత్సరాల క్రితం 90 వేల లీటర్లు కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగి ఉంది. ట్యాంక్ నిర్మాణం జరిగి 30 సంవత్సరాలు కావడంతో పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. వాటర్ ట్యాంక్ క్లీన్ చేయాలన్నా కార్మికులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ట్యాంకు లోపల నెలకొని ఉన్నాయి. ట్యాంక్‌లో మెట్లు కూడా తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయి. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ స్థానంలో మరొక ట్యాంకు నిర్మాణానికి కషిచేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, గ్రామ శాఖ కార్యదర్శి మాదాసు నాగులు డిమాండ్ చేశారు.

వాటర్ ట్యాంక్ లోపల పెచ్చులూడి కనిపిస్తున్న ఇనుపచువ్వకలు

గణేష్ నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఘంటసాల : వినాయక చవితి పురస్కరించుకుని ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని కష్ణానది వద్ద నిమజ్జన కార్యక్రమాలు చేసుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు, రెవెన్యూ, పంచాయతీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కష్ణా నదికి ఒకవైపు వరద ఉధతి పెరుగుతున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల నుంచి వినాయకుని విగ్రహాలు నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జంగిల్ క్లియరెన్స్ పనులను యంత్ర సాయంతో చేస్తున్నారు. ఘంటసాల ఎస్సై ప్రతాపరెడ్డి, గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, విఆర్‌ఓ గోపి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. జనసేన పార్టీ మండల నాయకులు సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో పంచాయతీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వర్షాకాల సందర్భంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా పంచాయతీ ఈవో బి అనిత తన సొంత నిధులు రూ మూడు వేల రూపాయలతో పంచాయతీ గ్రీన్ అంబాసిడర్స్‌కి రైన్ కోట్లు అందజేశారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేయడం జరిగింది.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై హర్షం

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ఉన్నతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేయడం సంతోషకరమన్నారు. ఏడాది వ్యవధిలోనే 16 వేల 437 టీచర్ పోస్టులను భర్తీ చేస్తూ కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను నిరూపించు కుందన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి నిమ్మకూరులో ప్రభుత్వ గురుకుల కళాశాలలో ఉచిత చర్మవ్యాధి వైద్య శిబిరం కళాశాల పూర్వ విద్యార్థులు, ఈ సత్యసాయి సేవాసమితి మచిలీపట్నం వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా వైద్య విభాగ సమన్వయకర్త డాక్టర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహలలో ఉండి చదువుకునేటటువంటి పిల్లలు, ఆరోగ్యం పట్ల ఆహారము పట్ల శ్రద్ధ వహించా లన్నారు. ముఖ్యంగా చర్మవ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మచిలీపట్నం సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయకుమార్, డాక్టర్ కోసూరి, రిటైర్డ్ ఎంఈఓ అనుమకొండ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి కుమారి, ఐయంసి అధ్యక్షులు డాక్టర్ కె.శివప్రసాద్ పాల్గొన్నారు.

సమన్వయంతో జిఎస్‌టి వసూళ్లు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు సమన్వయంతో పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వస్తు సేవల పన్ను వసూలు, అమలు తీరుతెన్నులపై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వస్తు సేవల పన్నుకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆడిట్ పేరాల వివరాలను సంబంధిత ఆడిటర్ అధికారి వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. అసలు జీఎస్టీ వసూలు చేశారా లేదా, చేసి ఉంటే దాన్ని వాణిజ్య శాఖకు చెల్లించారా లేదా, ప్రతి పంచాయతీ, మండల పరిషత్తు, మునిసిపాలిటీల వారీగా వివరాలు అందించాలన్నారు. జిఎస్టి వసూళ్లపై ప్రతినెలా 10వ తేదీన నివేదిక అందజేయాలని, తద్వారా జిఎస్టి అమలును సజావుగా పర్యవేక్షించవచ్చన్నారు. పంచాయతీరాజ్ , ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాలు, జలవనరుల శాఖల పరిధిలో వివిధ రకాల పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల వివరాలను కూడా వాణిజ్యశాఖ అధికారులకు పంపి జిఎస్టి వసూళ్లకు సహకారం అందించాలన్నారు. పన్ను ఎగవేతదారుల ఆధార నెంబర్లు, చిరునామాలు అధికారులు అందరికీ వాణిజ్య శాఖ అధికారులు పంపుతారని, వాటిని పరిశీలించి జిఎస్టి వసూళ్లకు సహకారం అందించాలన్నారు. పన్ను ఎగవేతదారుల ఆస్తులను గుర్తించి సంబంధిత వివరాలను జిల్లా రిజిస్ట్రార్ వాణిజ్య శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర సంయుక్త కమిషనర్ కల్పన, డిప్యూటీ కమిషనర్ రమాబాబు, సహాయ కమిషనర్ సౌమ్య, సిటిఓ జగదీష్ బాబు, డి ఐ సి జి ఎం ఆర్ వెంకటరావు, ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

వర్షాలకు కూచిపూడి సెంటర్ జలమయం

ప్రజాశక్తి-మొవ్వ : అల్పపీడనం పడిన ప్రభావం వల్ల మంగళ వారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు కూచిపూడి-పెదపూడి సెంటర్ పూర్తిగా జలమయం అయింది. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన కూచిపూడి నాట్య క్షేత్రమైనటువంటి కూచిపూడి లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో చిన్నపాటి వర్షాలకు సైతం రహదారులు జలమ యమవు తున్నాయి. దీంతో ప్రయాణికులు వాహనదారులు, ఇబ్బందులు పడుతు న్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది నాయకులు వచ్చిన డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకపోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కూచిపూడి కి ఈ దుస్థితికి రావటం దురదష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరి లేనందున, మురుగునీరు ఎటు వెళ్లకపోవడం తో వర్షపు నీరు జల సముద్రాలు గా మారాయి. వర్షపు నీరు,డ్రైనేజీ కలసి పోవడంతో మురుగునీరు ఎటూ వెళ్ళక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని నారాయణ రావునగర్ మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలను గురువారం ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల హాజరు,టైమింగ్స్ నిర్వహణ, విద్యార్థుల సంక్షేమ పథకాలు అమలు, తీరును పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతప్తిని వ్యక్తపరిచారు. పాఠశాల నిర్వహణ లో ప్రధానో పాధ్యాయులు కైతేపల్లి దాస్ చేస్తున్న కషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్ని మాధవేంద్రరావులు పాల్గొన్నారు .

అలరించిన బాలనాగమ్మ నాటకం

ప్రజాశక్తి - గుడివాడ : అంతరించి పోతున్న జానపద పద్య నాటకానికి ప్రభుత్వం మళ్ళీ జీవం పోస్తుందని, ఇలాంటి నాటకాలను ఆదరించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కూటమి నాయకులు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక శ్రీవాసవి కాన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని కళా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంసృతి సమితి విజయవాడ సౌజన్యంతో శ్రీరాజరాజేశ్వరి నాట్యమండలి గుడివాడ వారిచే బి.నాగలక్ష్మీ ఆధ్వర్యంలో బాలనాగమ్మ పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకంలో వివిధ పాత్రదారులు బి.నాగలక్ష్మీ, బి.విజయరాణి, ఎస్.కోటేశ్వరి, లోయ రాధకృష్ణ, బి.శ్రీనివాస్‌నాయుడు, అప్పారావు, ఈగ నాగేశ్వరరావు, బి.రాణి, పులి నాగేశ్వరరావు, తదితరులు ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు.

వినాయకునికి పూజలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : పెడన పట్టణంలో 16 డివిజన్ రౌతులవారివీధిలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు రౌతుల ప్రసాద్ దంపతులు గురువారం గణేశుడు పూజలు ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వర్షాలు, వరదలపై అప్రమత్తం

• కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

జిల్లాలో వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) నుంచి జిల్లాలో వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, వరద స్పందన బృందాలు క్రియాశీలంగా ఉన్నాయన్నారు. కృష్ణా వరద నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 95 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న

నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంకకు చెందిన కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక బందాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఈ వాగుల్లో ప్రవాహాలు సాధారణంగానే ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విజయవాడ నగరంలో వర్షాలు కురిసే సమయంలో డ్రెయిన్ల నుండి వర్షపు నీటిని బయటకు పంపడానికి.. నీటిపారుదల శాఖతో సమన్వయంతో ఏలూరు, రైవస్ ప్రధాన కాలువల నీటి మట్టాన్ని తగ్గించడం జరుగుతోందని వివరించారు. కొండ ప్రాంతాల ప్రజలను నగరపాలక సంస్థ సిబ్బంది సహాయంతో అప్రమత్తం చేశామని.. వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడే ప్రమాదమున్నందున.. పునరావాస కేంద్రాలకు రావాలని, దాదాపు 32 పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు.. అధికారులు, సిబ్బందికి సహకరించాలని, హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.వర్షాలు వరదల నేపథ్యంలో 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ఇందులో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది? వాగుల్లో ప్రవాహ పరిస్థితి ఎలా ఉంది? ఇలా వివిధ అంశాలను నిరంతరం సేకరిస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ సమాచారం అందుబాటులో ఉన్నందున ప్రజలు సమాచారం కోసమైనా, సహాయానికైనా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వదంతులను నమ్మవద్దని కలెక్టర్ కోరారు.

శామ్‌సంగ్ కార్యాలయాల్లో కిడ్స్ డే సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, శామ్‌సంగ్ కిడ్స్ డే ఎట్ శామ్‌సంగ్-2025' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ హెడ్ రిషబ్ పాల్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో గురువారం చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, వారి పిల్లలు, జీవిత భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఈ ప్రత్యేక వేడుకను నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ సిబ్బంది, కుటుంబాలకు చిరస్థాయిగా నిలిచే జ్ఞాపకాలను అందించడమే కాకుండా తదుపరి తరాన్ని కలలు కనడానికి, ఆవిష్కరించడానికి, సాంకేతికతను అన్వేషించడానికి స్ఫూర్తినిచ్చేలా రూపొందిద్దుకుందని తెలిపారు.

మహాగణపతిని దర్శించుకున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ దగ్గర గల లేబర్ కాలనీ గ్రౌండ్‌లో డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల గణపతి మట్టి విగ్రహాన్ని సిఎం చంద్రబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీశ, డూండీ గణేష్ సేవా సమితి వ్యవస్థాపన అధ్యక్షులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ స్వాగతం పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా వినాయకుడి మండపాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంపి కేశినేని శివనాథ్ కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తో కలిసి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

52 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపే 52 మంది చోదకులను ఏడవ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కమ్ రైల్వే కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ 52 ఒక్కొక్కరికి రూ.పది వే చొప్పున రూ.5,20,000 జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

• విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశించారు. బెంజ్ సర్కిల్, నిర్మల కాన్వెంట్ రోడ్, పిన్నమనేని పాలిక్ క్లినిక్ రోడ్, మొగల్రాజపురం, లయోలా కాలేజీ రోడ్, సీతారాంపురం, ఎంజీ రోడ్, ప్రాంతాలన్నీ క్షేత్రా స్థాయిలో విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీటి నిలువలను తీసేందుకు మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వర్షపు నీటి నిల్వలు రోడ్లపైన నిల్వ ఉండకుండా చూసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో తమ పరిధిలోని ప్రాంతాలన్నీ పర్యటించి ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతూ పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. కొండ ప్రాంతంలో ప్రమాదకరమైన నివాసాలలో నివసిస్తున్న ప్రజలకు అప్రమత్తం చేస్తూ వారిని సురక్షిత

డ్రెయినేజీని పరిశీలిస్తున్న కమిషనర్

ప్రాంతాల్లో తరలించాలని, అధికారులు కొండ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు మైకు ద్వారా అనౌన్స్మెంట్లు వినిపిస్తూ, వారికి అవగాహన కల్పించాలని, పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని, అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజ్, వెలగలేరు వద్ద ఉన్న ఎమినిటీ సెక్రటరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి మట్టాన్ని తెలుసుకుంటూ చర్యలు తీసుకుంటున్నారు

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

• మున్సిపల్ కమిషనర్ లోవరాజు

ప్రజాశక్తి- నందిగామ

అకాల వర్షాలకు నందిగామ పురపాలక సంఘం పరిధిలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు పేర్కొన్నారు. కురుస్తున్న భారీ వర్షాలు వల్ల , మున్నేరు స్కీం వద్ద వరదల కారణంగా వలన మంచినీరు సరఫరా చేయు మోటార్లు ఆన్ చేయడానికి అవకాశం లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు కోరారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ప్రత్యేక దష్టి సారించాలని, వర్షాలు పడుతుండటంతో నీటిని కాచి చల్లార్చుకొని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పణి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పట్టణంలో గణపతి నిమజ్జన ఏర్పాట్లను సిఐ వైవిఎల్ నాయుడు, మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాస గురువారం పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో బారికేడ్లు, లైటింగ్, డ్రైనేజ్, రవాణా సౌకర్యాలను సమీక్షించారు. ప్రజలు శాంతి భద్రతల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని, అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దాములూరు వరద నీటి ప్రభావాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని

లైవ్ స్టాక్ ఆఫీసర్ గోపాలకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు

ఈ నెల 15న విజయవాడలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా జిల్లా ఉత్తమ లైవ్ స్టాక్ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న మిరియాల గోపాలకృష్ణను ఎన్జీవోస్ నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్ భవనంలో గురువారం జరిగిన అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరిం చారు. పశుసంవర్ధక శాఖలో మల్లేల గ్రామీణ పశు వైద్యశాలలో పనిచేస్తున్న గోపాలకృష్ణ ముున్ముందు మరిన్ని ఉత్తమ సేవా పథకాలు అందుకోవాలని అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు మాతంగి ప్రకాష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యు లు దద్దనాల రాంబాబు, అబ్రహం లింకన్, ఫణి గోపాల్, వాసుదేవరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబరుకు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాచారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి. 94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.